# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం 25 | ఫిబ్రవరి, 2026 | పేజీలు : 08




## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నేటి నుండి ప్రారంభం కానున్నాయని, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని సూచించారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఒక తరువాయి 2లో...



## పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు

### అభివృద్ధి పనుల్లో శూన్యం.. అసత్య ప్రచారాల్లో ప్రథమం..
### మీడియా సమావేశంలో బీఆర్ఎస్‌పై ఎమ్మెల్యే నాయిని విమర్శలు

**ప్రజాపక్షం/హనుమకొండ :** బిఆర్ఎస్ గత పదేళ్లలో చేసిందేమీ లేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం హనుమకొండ బాలసముద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. డబ్బు కోసం చేసే రాజకీయాలకే బీఆర్ఎస్ పరిమితమైందని అన్నారు. పదేళ్ల పాలనలో అభివృద్ధిని కుంటుపడేసి, ఇప్పుడు విమర్శలనే ఆయుధంగా చేసుకుని జిల్లాల్లో జెమిని సర్కస్ మాదిరిగా పర్యటనలు చేస్తున్నారు" అని ఆయన అన్నారు. చేసిన పనులు లేక పోవడంతో రోజువారీ ఆరోపణలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. మూడు రోజులుగా మల్టీస్పెషాలిటీ ఆస్పత్రికి సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం సమగ్రంగా ఆలోచిస్తోందని పదేళ్లలో చేయలేని వారు ఇప్పుడు పరిశీలన పేరుతో మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. దాదాపు పూర్తికావొచ్చిన దవాఖానను బయట నుంచే చూసి విమర్శలు చేయడం తగదని పేర్కొన్నారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి ఆధునిక పరికరాలు విదేశాల నుంచి రానున్నందున కొంత జాప్యం సహజమని వివరించారు. వరంగల్ మాజీ నేతలకు ఎమ్మెల్యే సూటి ప్రశ్నలు సంధించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను విభజించినప్పుడు కానీ, నిధుల కేటాయింపుల విషయంలో కానీ మీ నాయకులను ఎప్పుడైనా ప్రశ్నించారా? మీ కాలంలో జరిగిన అభివృద్ధి ఎంత, గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి ఎంత అనే అంశంపై చర్చకు సిద్ధమా?" అని సవాల్ విసిరారు. బినామీ పేర్లతో కోట్ల రూపాయలు కూడబెట్టిన నేతలు ఇప్పుడు పారదర్శకతపై మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. టెక్ స్టైల్ పేరుతో అట్టహాసంగా ప్రకటించిన ప్రాజెక్టులు భూమి తరువాయి 2లో...



## బాల్యవివాహ రహితంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలి

### వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** రాష్ట్రాన్ని బాల్య వివాహరహితంగా తీర్చిదిద్దేందుకు సమాజం మొత్తం చేయి చేయి కలుపుకొని ముందుకు సాగాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు.జనగామ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, స్కోప్ ఎన్జీవో సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బాల్య వివాహ విముక్తి అవగాహన ప్రచార రథాన్ని హనుమకొండ కనకదుర్గ కాలనీలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. పిల్లల బంగారు భవిష్యత్తును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో విస్తృత అవగాహన అవసరమని పేర్కొన్నారు. ఈ ప్రచార రథం గ్రామాలు, పట్టణాల్లో పర్యటిస్తూ బాల్య వివాహాల దుష్పరిణామాలు, చట్టపరమైన నిబంధనలపై ప్రజలకు చైతన్యం కల్పించనుందని తెలియజేసారు. బాల్య వివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం, మానసిక వికాసంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని, ఇటువంటి వివాహాలను అడ్డుకోవడంలో కుటుంబాలు, యువత, స్థానిక నాయకులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్ ప్రాజెక్టు కోఆర్డినేటర్, కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ అజిత్ తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ రైతుబజార్‌ను సందర్శించిన మాజీ మంత్రి హరీష్‌రావు

### మహిళా సంఘాల మార్కెటింగ్ సెంటర్ ప్రారంభం



## విచారణ జరిపి న్యాయం జరిగేలా చూస్తా

### జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**ప్రజాపక్షం/రామాయంపేట :** మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారి 765డిజిలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం పెంపుపై న్యాయం జరిగేలా చూస్తానని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ స్పష్టం చేశారు. మంగళవారం రామాయంపేట పట్టణానికి చెందిన భూనిర్వాసితులు కలెక్టర్ కార్యాలయంలో తమ ఆవేదనను వివరించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూములు స్వాదీనం చేసుకున్నప్పుడు రిజిస్ట్రేషన్ విలువకు మూడింతలు నష్ట పరిహారం చెల్లించాల్సి ఉండగా సంబందిత అధికారుల నిర్లక్ష్యం మూలంగా తమకు నష్టం జరుగుతుందని రైతులు తరువాయి 2లో

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలనతో పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్ వెంట తీసుకెళ్లాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరఫున పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికావొద్దని, తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పించి, ఒత్తిడి లేకుండా పరీక్షలకు పంపాలని సూచించారు. విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఏదేని సలహాలు, సందేహాలకు అలాగే పరీక్షా కేంద్రాల సమాచారం కొరకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కంట్రోలు రూము నంబర్లు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 9705 299368, మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేసే 8008878060 నంబరుకు కాల్ చేయాలని ఆయన తెలిపారు.

## విచారణ జరిపి న్యాయం జరిగేలా చూస్తా

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్‌తో మొర పెట్టుకున్నారు. 2019 సంవత్సరంలో గజానికి 5వేల రూపాయలు ఉంటే దానికి మూడింతలు 15వేలు చెల్లించాల్సింది పోయి కేవలం 8వందల రూపాయలు చెల్లించడంతో తాము రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ పూర్తి స్థాయి విచారణ చేపట్టి భూనిర్వాసితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వ్యవసాయ, వ్యవసాయేతర భూములకు గజం చొప్పున నష్టపరిహారం చెల్లించాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు, దొమకొండ రాములు, మద్దెల రమేష్, ఎర్రం నాగరాజు, పటేరి రాము, కాముని శంకరయ్య తదితరులు ఉన్నారు.

## టమాటాకు ధర లేక పంచిన రైతు

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** టమాటాలకు ధర లేక తెంపిన కూలీ ధర కూడా నష్టమేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని నర్సాపూర్ గ్రామంలో శెట్టి సదయ్యకు ఉన్న మూడు ఎకరాల వ్యవసాయ భూమిలో టమాట పంట పెట్టడం జరిగింది. కూలీలకు రూ.5వేలు పోగా ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు కలిపి మొత్తం మంగళవారం మండల కేంద్రంలో ఉన్న వారాంతపు సంతలో అమ్మడానికి తీసుకురాగా వందకు మూడు పెట్టెలు అనగానే రైతు చేసేది ఏం లేక సుమారు 80 పెట్టెల టమాటాను బస్టాండ్ ఆవరణలో అందరికీ ఉచితంగా పంపిణీ చేశారు. జనం కొనడానికి ముందుకు రాకున్నా కూడా ఉచితంగా పంపిణీ అనే సరికి తండోపతండాలుగా వచ్చి అర్థగంటలోనే ఉన్న టమాటాలను తీసుకెళ్లారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**ప్రజాపక్షం/జనగామ :** ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. పరీక్షల కోసం జిల్లాలో 16 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వాహణపై అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డిసిపి రాజమహేంద్రనాయక్‌తో కలిసి సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, జిల్లాలో మొదటి సంవత్సరం 4211 మంది, ద్వితియ సంవత్సరం 4394 మంది పరీక్షలు వ్రాయనున్నారన్నారు. పరీక్ష కేంద్రాల్లో క్లాక్ సౌకర్యం ఉండాలని, మొబైల్ ఎట్టి పరిస్థితిలో లోపలికి తీసుకెళ్లకూడదన్నారు. విద్యార్థులు నిర్దేశించిన సమయంలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షలు రాసే విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం క్యూఆర్ కోడ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కావొద్దన్నారు. మానసిక ఒత్తిడికి లోనయ్యేవారు 14416 నెంబర్‌కు కాల్ చేస్తే నిపుణులు కౌన్సిలింగ్ ఇస్తారన్నారు. విద్యార్థుల సమస్యలు నివృత్తి చేయడం కోసం 9550 371371 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష పత్రాలు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. డిసిపి రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండనుందన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ గోపిరాం, వెంకన్న, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి




జితేందర్‌రెడ్డి, తహశీల్దార్లు, విద్యా శాఖ, మెడికల్, ఆర్‌టిసి అధికారులు పాల్గొన్నారు.

**10లో జనగామను టాప్ –1లో నిలపాలి**

10వ తరగతి పరీక్షల్లో జనగామ జిల్లాను టాప్ 1లో నిలపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు సూచించారు. పదవ తరగతి పరీక్షలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జనగామ జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంప్, పోలీస్ బందోబస్తు, ప్రశ్నపత్రాలు, బందోబస్తు మధ్య పరీక్షలు నిర్వయించాలన్నారు. జిల్లాలో 6వేల 445 మందిఇ విద్యార్థులు పరీక్షలు వ్రాయనుండగా 39 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ మల్లికార్జున్, విద్యుత్ శాఖ అధికారి సంపత్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమీషనర్, పోస్టల్ శాఖ, జిల్లా రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు

(మొదటిపేజీ తరువాయి)

దశ దాటలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతోందని, రెండున్నరేళ్లలో తీసుకొచ్చిన పనులు ఎటువంటి అవకతవకలు లేకుండా సాగుతున్నాయని తెలిపారు. కాంట్రాక్టర్లపై కమిషన్ల ఒత్తిడి లేదని స్పష్టం చేశారు. "సలహాలు ఉంటే ఇవ్వండి. ఎన్నికల వరకు రాజకీయాలు చేద్దాం. కానీ దాడుల రాజకీయాలను నేను ఎప్పుడూ ప్రోత్సహించలేదు" అని అన్నారు. ఎన్నికల సమయంలో తప్పకుండా వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని, మీ ఓటు హక్కు వినియోగించుకోలేని పక్షంలో గూండాలు రౌడీలు రాజ్యమేలుతారని, చదువుకున్న విజ్ఞానవంతులుగా మీరు సరైన సమయంలో రానున్న ఎన్నికల్లో నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. ప్రజల తీర్పే తుది తీర్పు అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ పల్లకొండ సతీష్, ఆలయ కమిటీ డైరెక్టర్ సతీష్, బ్లాక్ అధ్యక్షులు బంక సంపత్, లక్ష్మి రెడ్డి, నాయకులు నలుబోల సతీష్, సుగుణాకర్ రెడ్డి, తడుక సుమన్, పున్నం, నాగరాజు, కుమారస్వామి పాల్గొన్నారు.

# మోడల్ రైతుబజార్‌ను సందర్శించిన మాజీ మంత్రి

**ప్రజాపక్షం/సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మోడల్ రైతుబజార్‌ను మంగళవారం సాయంత్రం మాజీ మంత్రి హరీష్‌రావు సందర్శించారు. ఎమ్మెల్యే హరీష్‌రావు రైతులతో కాసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. రైతుబజార్‌లో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఏవైన ఇబ్బందులు ఉన్నయా అడిగారు. రైతుబంధు రావటం లేదని, విద్యుత్ సక్రమంగా రావటం లేదని కెసిఆర్ ఉన్నప్పుడే అన్ని బాగుండెనని సమాధానం ఇచ్చారు. కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని అందరు కోరుకుంటున్నారని మాజీ మంత్రి హరీష్‌రావుకు వివరించారు. ఆనంతరం హరీష్‌రావు పండించే కూరగాయలను అడిగి తెలుసుకొని.. కొనుగోలు చేశారు.

**రైతుబజార్‌లో మహిళా సంఘాల మార్కెటింగ్ సెంటర్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి హరీష్‌రావు**

దళారి వ్యవస్థ లేకుండా రైతుల తమ కష్టానికి తగిన ప్రతిఫలాన్ని పొందుతూ వినియోగదారులకు తక్కువ ధరకు తాజా కూరగాయలు అందిస్తున్న సిద్దిపేట రైతుబజార్ అద్భుతమైన సక్సెస్ మోడల్ అని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. నాబార్డు, గ్రామీణ బ్యాంక్ సెర్ప్ సహకారంతో రైతుబజార్ ప్రాంగణంలో మహిళా సంఘాల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మార్కెటింగ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. నిత్యం వేలాదిమందితో ఇసుక వేస్తే రాలనంత రద్దీగా ఉండే రైతుబజార్ నిర్వహణ కోసం భవిష్యత్తులో ఇబ్బంది రాకుండ ప్రాంగణం వెలుపల షాపులు నిర్మించినట్లు తెలిపారు. వాటి అద్దెతో పాటు ఆరో జుల్లో 30 లక్షల ఫిక్స్ డిపాజిట్ చేసి సుస్థిరమైన వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళా సంఘాలు కేవలం వ్యాపారులు కాదని. వారు తయారు చేసిన ఉత్పత్తుల్లో ఎలాంటి కల్తీ ఉండదన్నారు. ఈసెంటర్‌లో నాణ్యమైన తేనే, పసుపు,కారం, పప్పులు, చిరుతిల్లు. చేనేత వస్త్రాలు, జూట్ బ్యాగులు ,హ్యాండ్ బ్యాగులు తక్కువ ధరకే అందుబాటులో ఉన్నాయన్నారు. సిద్దిపేట పరిసర గ్రామాల్లో మహిళా సంఘాలన్ని ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తయారుచేసిన వస్తువులను ఇక్కడ విక్రయించి ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన ఉండాలి

### మండలవ్యవసాయశాఖ అధికారి కవిత

**ప్రజాపక్షం/వేలేరు :** ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయశాఖ అధికారి కవిత అన్నారు. మంగళవారం వేలేరు మండలంలోని సోడశపల్లిలోని రైతు వేదికలో గ్రామసర్పంచ్ వెన్నం రమాదేవి ఆధ్వర్యంలో సోడశపల్లి, మల్లికుదుర్ల, గ్రామాలరైతులకు నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ఎంఎన్ఎఫ్)ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పంట సాగులో రసాయన ఎరువులను వాడకుండా కేవలం సహజ సిద్ధంగా లభించే వనరులతోనే వ్యవసాయం చేయాలని వివరించారు. స్థానికంగా లభించే గోమూత్రం, పశువుల (ఆవులు, గేదెలు, గొర్రెలు,మేకలు) పేడ మల మూత్రాల ద్వారా ఎరువులను ఉపయోగించి పంటలను పండించడం ద్వారా అధిక పంటలు పండడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వెన్నం రమాదేవి, సిఆర్‌పిలు మారుపాక రేఖ, మారుపాక శ్రీలత, ఏఇఒ శిల్ప గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## గెజిటెడ్ అధికారుల పాత్ర కీలకం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ప్రభుత్వ విధానాలను ప్రజలకు సమర్థవంతంగా చేర్చడంలో గెజిటెడ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అధికారుల డైరీ, క్యాలెండర్ ను గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాలను ప్రజలకు సమర్థవంతంగా చేర్చడంలో గెజిటెడ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజా సేవలో నిబద్ధత, పారదర్శకత, బాధ్యతతో పని చేస్తూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని తెలిపారు. ఉద్యోగుల డైరీ మరియు క్యాలెండర్ ప్రతి అధికారి పనితీరుకు మార్గదర్శకంగా ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ సంధాని, డిపిఆర్ఓ శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి సునీల్, పంచాయత్ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి




### కమలాపూర్ సిఐ నవీన్

**ప్రజాపక్షం/కమలాపూర్ :** ప్రయాణికులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించడం వల్ల ప్రమాదాలను పూర్తిగా అరికట్టవచ్చని కమలాపూర్ సిఐ నవీన్ ప్రజలకు పిలుపునిచ్చారు. వరంగల్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కమలాపూర్ బస్టాండ్ వద్ద రోడ్డు భద్రత నియమాలను, హెల్మెట్ యొక్క ప్రాధాన్యత, ప్రమాదాల నివారణపై పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ సిఐ నవీన్ మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో వాహనదారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించకుండా ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తో పాటు ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్, ఎస్ఐలు వి.దిలీప్, ఏ.మధు, పోలీస్ సిబ్బంది, వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి వార్డు మెంబర్ల పాత్ర కీలకం

### ఎంపిడివో గుండె బాబు

**ప్రజాపక్షం/కమలాపూర్ :** ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే ఆయా గ్రామాలలోని వార్డు మెంబర్లు తమ వార్డులోని సమస్యలను సర్పంచ్, అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేసినందుకు వార్డు మెంబర్ల పాత్ర ఎంతో కీలకమని మండల అభివృద్ధి అధికారి గుండె బాబు అన్నారు. కమలాపూర్ గ్రామంలోని రైతు వేదిక యందు మండలంలోని వార్డు మెంబర్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాబు మాట్లాడుతూ... వార్డు మెంబర్లందరూ మండలంలో జరిగే ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరై పలు అంశాలను అవగాహన చేసుకోవాలని గ్రామపంచాయతీల పనితీరు, గ్రామపంచాయతీకి గల అధికారులు, వార్డు మెంబర్ల యొక్క పాత్ర, తమ వార్డును అభివృద్ధి చేసుకోవడంలో సహకరిస్తూ గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలన్నారు. డిఎల్‌పిఓ రవి బాబు, మండల పంచాయతీ అధికారి చేతన్ రెడ్డి, పిఓపిలు రవీందర్, కె. లక్ష్మణ్, తిరుపతి, రాజు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు. కమలాపూర్ లో శిక్షకులుగా శ్రీనివాస్, రాజ్ కుమార్, శరత్, వెంకటేష్, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన డిఇ




**ప్రజాపక్షం/నడికూడ:** నడికూడ మండల పరిధిలోని కంఠాత్మకూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తున్న హౌసింగ్ డిఈ రవీందర్. అనంతరం వారు మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న ఇళ్లను త్వరగా నిర్మించేలా చొరవ చూపాలని ఇళ్ల నిర్మాణానికి పెండింగ్లో పెట్టవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీ భార్గవి,ఏఈ స్నేహిత,గ్రామ కారోబార్ మామిండ్ల రమేష్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శివాని విద్యాసంస్థల్లో వికసించిన మానవతా విలువలు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** సామాజికవేత్త చిలువేరు శంకర్ పిలుపు మేరకు, నిండు మానవతా దృక్పథంతో శివాని విద్యాసంస్థల చైర్మన్ తాళ్లపల్లి స్వామి గౌడ్ మానవతా దృక్పథంతో సహాయం అందించారు. గత కొంత కాలంగా జన్యు సంబంధిత వ్యాధి, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మాస్టర్ పోనుగోటి నిరంజన్ కు రూ. 20,000 ఆర్థిక సహాయం అందించారు.పోనుగోటి నిరంజన్ వైద్య పరిస్థితి, కుటుంబ ఆర్థిక ఇబ్బందులను పరిశీలించిన అనంతరం శివాని విద్యాసంస్థల తరఫున రూ. 20,000 నగదు సహాయం అందజేశారు.ఈ సహాయం పూర్తిగా మానవతా దృక్పథం, సామాజిక బాధ్యత భావనతోనే అందించబడిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శివాని విద్యా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల సందర్భంగా విద్యార్థులకు సహకరించాలి

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** రేపటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు జిల్లాలో మొత్తం 38,600 మంది విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించబడనున్నందున విద్యార్థులు కనీసం అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ బాధ్యతగా విద్యార్థులను సురక్షితంగా పరీక్షా కేంద్రాలకు దింపి తీసుకురావాలని కోరారు. వాహనదారులు ముందురోజే పెట్రోల్, టైర్ల పరిస్థితి పరిశీలించుకోవాలని, పెట్రోల్ బంకులు మరియు రహదారుల వద్ద పరీక్షలకు వెళ్లే విద్యార్థుల వాహనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఎండలు ప్రారంభమైనందున విద్యార్థులు వాటర్ బాటిల్ వెంట తీసుకెళ్లాలని సూచించారు.



# హెల్మెట్ వాడండి... సురక్షితంగా గమ్యం చేరండి




**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనదారులు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమం ఎస్ఐ మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా యువతే ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని పేర్కొన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీస్‌శాఖ తరుచుగా ఇలాటి కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు.యువత బాధ్యతగా వ్యవహరించి హెల్మెట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, యువకులు, వాహనదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బక్కి అశోక్, మే జాగ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బంజారా హరిప్రసాద్, కాంగ్రెస్ నేతలు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆశాల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/నర్సంపేట:** ఆశాల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ఆశాలపై రాజకీయ వేధింపుల అరికట్టాలని బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు పెండింగ్‌లో ఉన్న పారితోష్కాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (బిఆర్‌టియూ అనుబంధ) సంఘం ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూపరిండెంట్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బిఆర్‌టియూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు మాట్లాడుతూ ఇచ్చే కొద్దిపాటి పారితోషకాలకు కూడా సమయానికి రాకపోవడం వల్ల ఆశా కార్యకర్తల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఒకటవ తారీఖునే వేతనాలు ఇస్తామని చెప్పిన రేవంత్ ప్రభుత్వం ఆచరణలో చేయడం లేదన్నారు. గత మూడు సంవత్సరాల నుండి ఆశలకు రావాల్సిన లెప్రసి, పల్స్ పోలియో డబ్బులు కూడా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జిల్లాలో ఆశా కార్యకర్తలపై రాజకీయ వేధింపులు జరుగుతున్నాయని, కొద్దిమంది అధికారులు రాజకీయ ఒత్తిడిలకు గురై ఆశాలను ఇబ్బందులు గురి చేస్తున్నారని, ఏ ఒక్క ఆశ అధైర్య పడకుండా ఉండాలని, ఆశలందరికి యూనియన్ అండగా ఉంటుందని, ఒత్తిడిలకు గురై అధికారులు ఆశాలపైన ఏమైనా చర్యలు తీసుకుంటే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బండారి మంజుల, జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత, నాయకులు రూపావతి తదితరులు పాల్గొన్నారు

# క్రిస్టన్ భూములపై రాద్ధాంతం చేయొద్దు

### కోర్టు ఉత్తర్వు మేరకే నడుచుకుంటున్నాం



**ప్రజాపక్షం/జనగామ:** క్రిస్టన్ భూముల విషయంలో కొందరు రాద్ధాంతం చేస్తున్నారని క్రిస్టన్ భూముల కొనుగోలుదారుడు, సాన్‌మారియా డైరెక్టర్ తుమ్మ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. తాము కోర్టు నిబంధనల మేరకే నడుకుంటున్నామని, కావాలని కొందరు తమపై వ్యక్తిగతంగా ఆరోపనలు చేస్తున్నారన్నారు. మంగళవారం జనగామలోని వైఎస్ఎస్‌ఆర్ పంక్షన్‌హాల్‌లో జరిగిన విలేకరల సమావేశంలో పలువురు కొనుగోలుదారులతో కలిసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత మూడు రోజుల క్రితం తాను క్రిస్టన్ భూముల్ని అక్రమిస్తున్నారని ఆరోపనలు చేశారన్నారు. 1903లో రూథర్‌ఫడ్, ఉంద్రుపుర 61.31 ఎకారలు కొనుగోలు చేశారని, 1912లో ఉంద్రపుర చనిపోయాడన్నారు. 1972లో అప్పటి ఇందిరాగాంధి ప్రభుత్వం ఫెమో యాక్ట్ తీసుకురాగా 1972లోనే పిఎబిసి కంపెనీగా ఏర్పడి కోర్టుకు వెళ్లిందన్నారు. వారికి 22.23 ఎకరాల భూమి చెందుతుందని చెప్పగా నాలుగు ఎకరాలు బస్టాండ్‌కు ఇచ్చారని, సొసైటీకి 6 ఎకరాలు కేటాయించగా 27.29 ఎకరాల భూమి పిఎబిసికి ఉందన్నారు. దీనిపై జయరాజ్ అనే వ్యక్తి స్వతంత్రంగా కోర్టుకు వెళ్లారని కోర్టుకు వారికి అనుకూలంగా తీర్పు ఇవ్వలేదన్నారు. 2012లో తాను ఈ భూమిని పిఎబిసి నుండి కొనుగోలు చేసి పలువురికి విక్రయించడం జరిగిందన్నారు. అదే విధంగా జేమ్స్, కందుల జాన్, రాజ్‌కుమార్ వంటి కొందరు క్రిస్టన్ భూముల విషయంలో కేసులు వేసి విఫలం అయ్యారన్నారు. వీరి వద్ద సరియైన ఆదారాలు సైతం లేవన్నారు. కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చినందున తమ వద్ద కొనుగోలు చేసిన వారు సొసైటీగా ఏర్పడి ఇళ్లు నిర్మాణం చేసుకోనున్నారని తెలిపారు. బక్క లక్ష్మన్ మాట్లాడుతూ కొందరు కావాలని రాద్ధాంతం చేస్తున్నారని, గోడ కూలగొట్టారని ఆరోపనలు చేస్తున్నారన్నారు. తాము అక్కడ పండ్ల వ్యాపారం చేయడం కోసమే కూలగొట్టామని, క్రిస్టన్ భూముల్ని అమ్ముకొని బ్రతకడం లేదన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో భూ కొనుగోలుదారులు సంజీవరెడ్డి, జీడికండి రత్నాకర్, రాములు, బత్తిని బిక్షపతి, మాటూరి రాజు, సుదీర్, రామయ్య, పానుగంటి డేవిడ్ పాల్గొన్నారు.

# రైతులు రసాయనిక వినియోగం తగ్గించాలి

**ప్రజాపక్షం/నర్సంపేట:** రైతులు రసాయనిక వినియోగంను తగించాలని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ రైతులకు సూచించారు. నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామంలోని రైతు వేదికలో రైతులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని సర్పంచ్ చందర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ రైతులు రసాయనిక వినియోగంను తగ్గించాలి, రైతు కుటుంబం వరకు అవసరాల మేరకు అయిన కొంత భూమి కేటాయించి సేంద్రియ వ్యవసాయం చేయాలన్నారు. గురిజాల గ్రామంలో క్యాన్సర్ బారిన పడి గత సంవత్సరం కాలంలో 19 మంది మరణించారు. ప్రస్తుతం 10 మంది కాన్సర్‌కు చికిత్సలు తీసుకుంటున్నారన్నారు. వైద్యాధికారిణి చెన్నారావుపేట సరోజ మాట్లాడుతూ ప్రతి వారం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఎవ్వరికి బాడీలో ఎక్కడ గడ్డలు ఉన్నట్టు అనిపించినా తమ వద్ద పరీక్ష చేయించాలి అని తెలిపారు.

## కొమురయ్యను పరామర్శించిన నార్లాపూర్ సర్పంచ్

**ప్రజాపక్షం/తాడ్వాయి:** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు హైదరాబాద్‌లోని మియాపూర్‌లో శ్రీకర హాస్పటల్‌లో నార్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఏలుబాక గ్రామానికి చెందిన నిమ్మల కొమురయ్యకి ఓపెన్ హార్ట్ సర్జరీ అవ్వగా నార్లాపూర్ సర్పంచ్ తోలెం కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం హాస్పటల్‌లో పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు త్వరగా కోలుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కట్కూరి భాస్కర్ రెడ్డి, మండల యువజన నాయకులు బొమ్మగాని గణేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జాలిగపు జంపన్న, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రియను అభినందించిన మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/ములుగు :** ములుగు జిల్లా పంచోత్కులపల్లి గ్రామానికి చెందిన మసిపెద్ది మమతా దేవేందర్ రావుల కుమార్తె సుప్రియ వరంగల్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. ఇటీవల అండర్ 17 రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీల్లో పాల్గొన్నది. ఉమ్మడి జిల్లా నుండి పోటీలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి స్టేట్ లెవెల్ వాలీబాల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ సందర్భంగా వరంగల్ పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు సుప్రియను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రాష్ట్రానికే కాకుండా దేశానికి కూడా ప్రాతినిధ్యం వహించాలని అందుకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌ఏ నరేందర్, బిఆర్‌ఎస్ నాయకుడు పోలేపల్లి రామ్మూర్తి, తెలంగాణ విజయ్, మసిపెద్ది దేవేందర్ రావు, పుచ్చకాయల శ్రవణ్ కుమార్, జంగిలి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం: బూడిద జ్యోతి

**ప్రజాపక్షం/జనగామ:** జనగామలోని మున్సిపల్ కార్మికులు, డ్రైవర్లు, శానిటేషన్ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మూడో వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్మికులు మూడో వార్డు కౌన్సిలర్‌గా గెలుపొంది జ్యోతిగోపిని రైల్వేస్టేషన్ వద్ద సన్మాణించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బూడిద జ్యోతి మాట్లాడుతూ జనగామ పట్టణం విస్తరిస్తుందని, పెరిగిన జనాభాకు అనుకూలంగా కార్మికుల సంఖ్య పెంచాలన్నారు. మున్సిపల్ కార్మికుల సంఖ్యను పెంచకపోగా వారిపై పనిభారం మోపి ఇబ్బందులు పెట్టడం సరియైంది కాదన్నారు. జనగామ పట్టణంలో తీవ్రంగా పారిశుద్య సమస్య ఉందని, తక్షణమే మున్సిపల్ సిబ్బందిని పెంచాలన్నారు. మున్సిపల్ కార్మికులు మౌళిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కనీస వేతన సమస్యతో పాటు ఉద్యోగ భద్రత లేదన్నారు. వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుంచు విజేందర్, పెద్దగళ్ల సుధాకర్, మసి రాజు బొట్ల నాగరాజు, ఎల్లేష్, తిరుమల, లక్ష్మ న్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్

**ప్రజాపక్షం/రాయపర్తి:** దుర్గమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని జేతురాం తండా గ్రామ పంచాయతీ పరిధిలోని విద్యానగర్ తండాలో నిర్వహించిన దుర్గమ్మతల్లి పండగ వేడుకలో మంగళవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్మాత్మిక చింతనను అలవర్చుకోవాలని అన్నారు. ఆధ్మాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్‌టి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్, లేతాకుల రంగారెడ్డి, గజవెల్లి ప్రసాద్, ఐత రాంచందర్, ఎండి యూసఫ్, కోలా సంపత్, ల్యాదేళ్ల ప్రశాంత్, నేతావత్ శ్రీధర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలను విస్తృతపర్చాలి : సామాజికవేత్త వరిగొండ



ప్రజాపక్షం/తొర్రూరు : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలను మరింత విస్తృత పర్చాలని సామాజికవేత్త వరిగొండ కాంతారావు అన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ చైర్ పర్సన్ దామెర సరేశ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి డివిజన్ కేంద్రంలోని బృందావన్ ఎస్టేట్‌లో వీరభద్ర రీజియన్ దామెర సేవా సమ్మేళనం పేరుతో లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ మీట్‌ను ఘనంగా నిర్వహించారు. రీజియన్ పరిధిలోని లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొని రీజియన్ మీట్ ఉత్సాహంగా కొనసాగింది. పలు సాంస్కృతిక ప్రదర్శనలు, సంగీత విభావరి, సాంప్రదాయ నృత్యాలతో కార్యక్రమం క్లబ్ ప్రతినిధుల్లో ఉత్సాహాన్ని నింపింది. జబర్దస్త్ రాజమౌళి హాస్యవల్లరి కడుపుబ్బ నవ్వించింది. ఉత్తమంగా సేవలు అందిస్తున్న పలు క్లబ్‌లకు అవార్డులు దక్కాయి. జిల్లా గవర్నర్ కె.చంద్రశేఖర్ ఆర్య, ఐపీడీజీ కార్యదర్శి కుందూరు వెంకట్‌రెడ్డి, మాజీ గవర్నర్లు డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి, తమ్మెర లక్ష్మి నర్సింహా రావు, ఉప గవర్నర్లు నరహరి సుధాకర్‌రెడ్డి, పుట్ట హరి కిషన్‌రెడ్డిలతో కలిసి వరిగొండ కాంతారావు మాట్లాడుతూ మన సమాజంలో ఆపదలో ఉన్న పొరుగువారికి సహకారం అందించాలనే సదాశయంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పేద ప్రజలకు సేవ చేయడంలోనే సంతృప్తి ఉంటుందన్నారు. రీజియన్ చైర్మన్ దామెర సరేశ్ మాట్లాడుతూ సమాజానికి సేవలు అందించడంలో లయన్స్ క్లబ్‌లు ముందున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్యం రామ నర్సయ్య, లయన్స్ ప్రతినిధులు టి.వెంకట్‌రెడ్డి, తమ్మెర విశ్వేశ్వర్‌రావు, రేగూరి వెంకన్న, డాక్టర్ కిరణ్‌కుమార్, అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, చిదిరాల నవీన్‌కుమార్, వజినపల్లి దీప, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ముదుపు రవీందర్‌రెడ్డి, వి.శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలి

ప్రజాపక్షం/ నర్సంపేట : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియూసిఐ) వరంగల్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి రాజు అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం నర్సంపేట ఆర్డీవో ఉమా రాణి కి ఒక వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బంది జీతాలను ప్రతినెల 5వ తారీఖున ఇవ్వాలన్నారు. గ్రీన్ ఛానల్ పేరుతో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు వేతనాలు ఇస్తామన్న మాట నీటి మీద రాతలా మారిందన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించడం జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ విధానంలో మార్పులు తీసుకురావాలని అన్నారు. పెరిగిన జనాభా సిబ్బంది సంఖ్యను పెంచుతూ కనీస వేతనం రూ. 21000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్పందించిన విక్రమ్ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) నాయకులు మాడ అశోక్, సింగనబోయిన కట్టయ్య, మనోహర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులపై నిత్యం దౌర్జన్యాలు

ప్రజాపక్షం/ నర్సంపేట: సామాన్యులపై నిత్యం దౌర్జన్యాలు పేట్రేగిపోతున్నాయని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్రంలో బిజెపి ఎమ్మెల్యేలపైన, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావును అక్రమంగా అరెస్టు చెయ్యడాన్ని నిరసిస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్ కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి, సిఎం దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ నిన్న జరిగిన దాడులు ఒకవైపు ఏకంగా ఎమ్మెల్యేలపైనే దాడులు జరుగుతుంటే.. మరోవైపు సామాన్యులపై నిత్యం దౌర్జన్యాలు పేట్రేగిపోతున్నాయన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జూలూరు మనీష్ గౌడ్, చేను నరేష్, దయాకర్, సామల ప్రవీణ్, కీసరి సాంబరాజు, వసంత, రాజు, శ్రీకాంత్, అన్వేష్, సతీష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పని ప్రదేశంలో కూలీలకు ఇబ్బందులు కల్గించవద్దు

ప్రజాపక్షం/నర్సింహులపేట : ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఉపాధి హామీ సిబ్బందికి సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.నర్సింహులపేట మండలం కౌసల్యదేవిపల్లి గ్రామంలోని కోమటికుంటలో మంగళవారం ఉపాధి హామీ పనులను సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం కూలీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఉపాధిహామీ పనులు కల్పిస్తుందని తెలిపారు. కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారులు ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలని ఒకవేళ ఉపాదిహామీ కార్డు లేక



పోతే సంబంధిత కార్యలయంలో అప్లై చేసుకోవాలని చెప్పారు.కార్యక్రమంలో వార్డు మెంబర్ కొప్పుల శ్రీనివాస్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

# లయన్స్ సేవా తరుణికి అవార్డులు



ప్రజాపక్షం/ తొర్రూరు : లయన్స్ సేవా తరుణి ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు పలు అవార్డులు దక్కాయి. లయన్స్ రీజియన్ చైర్మన్ దామెర సరేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రీజియన్ మీట్‌లో సేవా తరుణి ప్రతినిధులకు అవార్డులు అందజేశారు. వీరభద్ర రీజియన్ మీట్‌లో 10 క్లబ్‌లు పోటీ పడగా 25 అవార్డులు సేవా తరుణికి దక్కాయి. తొర్రూరు లయన్స్ సేవా తరుణి అధ్యక్షురాలు టి.శ్రీదేవిరెడ్డికి ఫస్ట్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు దక్కింది. ఫస్ట్ బెస్ట్ స్మార్ట్ బుక్ అవార్డ్, ఫస్ట్ బెస్ట్ బ్యానర్ ప్రజంటేషన్ అవార్డులు వరించాయి. డాక్టర్ ఎస్.నాగవాణికి ఎక్స్‌టెన్షన్ చైర్ పర్సన్ అవార్డు, మంజులకు బెస్ట్ ట్రెజరర్ అవార్డు, డాక్టర్ వి.శారదకు మెంటల్ హెల్త్ వెల్ బీయింగ్ అవార్డు, పద్మావతి, ఉమారెడ్డి, డాక్టర్ మిరాజ్‌లకు పురస్కారాలు దక్కాయి. ఈ సందర్భంగా సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవిరెడ్డి మాట్లాడుతూ సేవా కార్యక్రమాల నిర్వహణలో మహిళలు ఎవరికి తీసిపోని విధంగా విజయవంతంగా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఈ అవార్డులు తమ ఆత్మ విశ్వాసాన్ని పెంచాయని, రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# నేటి నుండి ఇంటర్ పరీక్షలు

ప్రజాపక్షం/గూడూరు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ పరశురాములు తెలిపారు.ఈకేంద్రంలో మొత్తం 458 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల గూడూరు 115 మంది ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల దామరవంచ 108 మంది కస్తూర్బా కళాశాల బ్రాహ్మణపల్లి 85 మంది మహాత్మాజ్యోతిబా పూలే కళాశాల గూడూరు 150 మంది పరిక్ష రాయనున్నారు. సమయం పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించబడతాయి. నేటి నుండి మార్చి 13 వరకు పరీక్షలు కొనసాగుతాయి. ప్రభుత్వ అదేశాలు ప్రకారం పరీక్ష హాలులోకి మొబైల్ ఫోన్లు మరియు చేతి గడియారాలను అనుమతించరు, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఎలాంటి ఒత్తిడి కి లోనుకాకుండా ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాయాలని సూపరింటెండెంట్ కోరారు. ఈఏర్పాట్ల పర్యవేక్షణలో డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌శ షహీద్ మరియు కళాశాల అధ్యాపక బృందం పాల్గొని పరీక్షలు సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నారు.

## రెండో రోజుకు చేరిన సిపిఎస్ ఉద్యోగుల ఆందోళనలు

ప్రజాపక్షం/గూడూరు : తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరసన కార్యక్రమాలు గూడూరు మండలంలో రెండో రోజు కూడా కొనసాగాయి. తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (టిఎస్‌సిపిఇయు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ నిరసనల్లో సిపిఎస్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గూడూరు మండలంలోని జడ్పీహైస్కూల్ మచ్చర్ల హైస్కూల్ తీగలవేణి జడ్పీహెచ్‌ఎస్ బాయ్స్ కాంప్లెక్స్ పరిధిలో కాంప్లెక్స్ సమావేశాల అనంతరం మధ్యాహ్న విరామ సమయంలో ఉద్యోగులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా యూనియన్ గూడూరు మండల ప్రధాన కార్యదర్శి మంచోజు మనోహర్ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏ బకాయిలను ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈనిరసనలో కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాలో హెల్త్ క్యాంప్




ప్రజాపక్షం/నర్సింహులపేట : మండల కేంద్రంలోని పల్లె దవాఖానాలో వైద్య సిబ్బంది మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని అన్ని సబ్ సెంటర్ల పరిధిలో రెండు వారాలకు మించి దగ్గు,తెమడ,జ్వరం,బరువు తగ్గడంలాంటి లక్షణాలు ఉన్నవారందరిని గుర్తించి మొత్తం 59మందికి టెస్టులు నిర్వహించారు.ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎలాంటి వ్యాధులు తమ దరికి చేరవని వైద్య సిబ్బంది సూచించారు.కార్యక్రమంలో సీహెచ్‌ఓ సంజీవరావు,టీబీ సూపర్వైజర్ భీమానాయక్,ఎంఎల్‌హెచ్‌పీ అన్వేష్,ఏఎన్ఎం ప్రసన్నకుమారి,ఆశ కార్యకర్తలు వెంకటలక్ష్మి,గణిత,జ్యోతి,రత్నబాయి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన సేవలు అందించాలి



ప్రజాపక్షం/తొర్రూరు : అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రజాప్రతినిధుల సహకారంతో లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించాలని తొర్రూరు ఎంపిడిఓ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెద్దవంగర, నెల్లికుదురు, తొర్రూరు మండలాల అంగన్‌వాడీ టీచర్లతో ప్రాజెక్టు స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ కమలాదేవితో కలిసి మాట్లాడుతూ తల్లి, బిడ్డల సంక్షేమం కోసం అందించే సేవలను ప్రజాప్రతినిధుల సహకారంతో అందించాలన్నారు. గ్రామస్థాయి సమావేశాలకు అంగన్‌వాడీ టీచర్లు హాజరుకావాలని కోరారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులు, ప్రమాదంకు గురయ్యే తల్లులు, పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎవరైనా ఆడపిల్లలను పెంచలేని, పోషించలేని స్థితిలో ఉంటే సంబంధిత అధికారులకు సమాచారం ఇస్తే శిశు గృహంలో చేర్పించి అన్ని సౌకర్యాలు కల్పిస్తారని అన్నారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ విజయలక్ష్మి, వైద్యాధికారిని మానస, న్యాయవాది ఘనపురం రామకృష్ణ, సూపర్‌వైజర్లు మల్లేశ్వరీ, శ్రీదేవి, ఉషారాణి, శోభ, సునీత, నాగమణి, సరిత, విజయ, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గాజులగట్టు గ్రామానికి గర్వకారణం




ప్రజాపక్షం/గూడూరు;గూడూరు మండలం గాజులగట్టు గ్రామానికి చెందిన కామగాని నారాయణ గౌడ్ ధనమ్మ గారి మనవడు కెజ్ఞాన సహర్ష్ ప్రతిష్ఠాత్మక రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ 2026 ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపి 6 వ తరగతికి ఎంపికై గ్రామానికి గర్వకారణంగా నిలిచాడుచిన్న వయసులోనే క్రమశిక్షణ పట్టుదలతో చదువుతూ ఈఅరుదైన అవకాశాన్ని సాధించడం అభినందనీయమని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు.ఈవిజయానికి తల్లిదండ్రులు కామగాని మోదిని అనిల్ కుమార్ అందించిన నిరంతర ప్రోత్సాహం మార్గదర్శకత్వం కీలక పాత్ర పోషించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. అలాగే ఉపాధ్యాయులు కృషి ఆశీస్సులు కూడా జ్ఞాన సహర్ష్ విజయంలో ప్రధానంగా నిలిచాయని పేర్కొన్నారు.

## వసూళ్ల పురోగతిపై జెసి సమీక్ష సమావేశం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా పరిధిలో లైబ్రరీ సెస్ డిమాండ్, కలెక్షన్, బాకీల స్థితిపై అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన లైబ్రరీస్ సెస్ వసూళ్ల పురోగతి, పెండింగ్ బకాయిల వివరాలు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీల పరిధిలో సెస్ వసూళ్ల స్థితిగతులపై సమగ్రంగా చర్చించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ లైబ్రరీ సెస్ వసూళ్లలో నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా నిర్దేశిత లక్ష్యాల ప్రకారం సమయ పాలనలో వసూళ్లను పూర్తి చేయాలన్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, డీపీవో, సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల డ్యూటీల నుంచి మినహాయించాలి

టీఎస్‌యూటీఎఫ్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులను ఇంటర్ పబ్లిక్ పరీక్షల డ్యూటీల నుంచి మినహాయించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రావు, ప్రధాన కార్యదర్శి మదూరి వెంకటేష్ డిమాండ్ చేశారు. టెన్త్ పరీక్షలు సమీపిస్తున్న ఈ సమయంలో వారికి మెలకువలు నేర్పించాల్సి ఉంటుందని కానీ 3 వారాల పాటు పాఠశాలకు దూరంగా ఉంచడం సరికాదన్నారు. కావున ఉన్నత అధికారులు దీన్ని దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులకు ఇంటర్ పరీక్షల నుండి మినహాయించాలని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులకు ఇంటర్ విద్యాశాఖతో సంబంధం లేనప్పటికీ ఉపాధ్యాయులను ఇంటర్ పరీక్షల విధులకు వినియోగించడం సమంజసం కాదన్నారు.

## భయం, ఒత్తిడిని అధిగమించాలి

సైకాలజిస్టు డాక్టర్ లిఖిత

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** పరీక్షల నేపథ్యంలో విద్యార్థినీలు భయం, ఒత్తిడిని అధిగమించాలని సైకాలజిస్టు డాక్టర్ లిఖిత విద్యార్థినీలకు సూచించారు. మంగళవారం రఘునాథపల్లి మండలం ఖిలాషాపురంలోని కెజిబివిలో అమెరికన్ ఇండియా పౌండేషన్ ఆధ్వర్యంలో షేర్ అవుట్, రోల్ మోడల్ ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వయించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ పార్నంది హేమలత అధ్యక్షత వహించగా రోల్ మోడల్ సైకాలజిస్ట్ డాక్టర్ లిఖిత పాల్గొని 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల నేపద్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ సందర్భంగా డిజిటల్ లెర్నింగ్, క్రీడలు ప్రత్యేక ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు అమెరికల్ ఇండియా ఫౌండేషన్ ప్రాజెక్టు బృందం మెమెంటోలు, పథకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమెరికల్ ఇండియా ఫౌండేషన్ ప్రాజెక్టు ఆఫీసర్లు గట్టు రమేష్, స్టెమ్ ఇన్‌స్ట్రక్టర్లు స్వాతి, లింగయ్య, కెజిబివి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్/కాటారం:** సమాజ సేవకు ప్రాధాన్యత నిచ్చే నిస్వార్థ నాయకుడు దుద్దిళ్ల శ్రీను బాబు అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కట్కం అశోక్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి శ్రీనుబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేసారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్దగల ప్రధాన కూడలిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, సర్పంచ్ హసీనా బానో, మాజీ ఎంపిపి రాణీ బాయి, మాజీ జడ్పిటిసి, ప్రాథమిక వ్యవసాయ సహాకార చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు విలాస్ రావు, సర్పంచ్‌లు చల్ల సమ్మిరెడ్డి, ఆకుల రాజయ్య, మోతె నీలా రాణి సాంబయ్య, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ,సదానంద చారి, తదితరులు పాల్గొన్నారు.



కాటారం మండల కేంద్రంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మంథని డివిజన్ అధ్యక్షుడు చీమల సందీప్, మండల యువజన అధ్యక్షుడు మారగోని మహేష్,మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద 50 కేజీల కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గద్ద సమ్మిరెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, మాజీ జడ్పిటీసీ అంగోత్ సుగుణ, నాయకులు దబ్బెట రాజేష్, గంట దేవదాస్, చీమల రాజు, అంగజాల అశోక్, కుంభం రమేష్ రెడ్డి, భూపెల్లి రాజు, మేడిపల్లి కిరణ్, జాగరి రాజబాబు, బెల్లంకొండ రామయ్య, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రైమరీ స్కూల్‌కు బెంచీలు, కుర్చీలు అందజేత



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం :** ములుగు జిల్లాలో వరద ముంపు గ్రామాల పునర్నిర్మాణంలో భాగంగా కన్నాయిగూడెం మండలం రాజన్నపేట గ్రామంలో మంగళవారం యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో రాజన్నపేట గ్రామపంచాయతీ ఆవరణలో రక్షిత మంచినీటి సౌకర్యార్థం ఆర్వో ప్లాంట్ నిర్మించి గ్రామంలో వెనుకబడిన బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు జీవనోపాదుల కల్పన కొరకు వారికి కొన్ని నాలుగు యూనిట్ల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం రాజన్నపేట గ్రామంలో ప్రైమరీ స్కూల్ రెన్నోవేషన్ వర్క్‌లో భాగంగా 15 డ్యూయల్ డెస్క్ బెంచీలు మరియు రెండు, కుర్చీలు అందజేయడం జరిగింది. ఇదేవిధంగా గోవిందరావుపేట మండలం గాంధీనగరంలో మరియు తాడ్వాయి మండలం కాల్వపల్లిలో ఇలాంటి సౌకర్యాల్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ కందూరి రాములు, సంస్థ ప్రతినిధులు శ్రావ్య, సుదర్శన్, మరియు గ్రామ సర్పంచ్ పోడం నర్సింగరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి దామోదర్, ఉపసర్పంచ్ పెద్దల సమ్మక్క, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కొయ్యల మహేష్, మల్లెల రాంబాబు, ఫీల్డ్ స్టాప్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 25కెవిఎ నియంత్రిక వల్ల రైతులకు మేలు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల పరిధిలోని తమ్మడపల్లి జి గ్రామంలో రైతు చాడ నరేందర్‌రెడ్డి వ్యవసాయ భూమి సమీపంలో సబ్ ఇంజనీర్ దేవులపల్లి వరుణ్‌తో కలిసి 25కేవీఎ సామర్థ్యం గల అదనపు విద్యుత్ నియంత్రికను జఫర్‌గడ్ ఆపరేషన్ ఇంచార్జి ఏఈ పగిడిముంతల శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన వ్యవసాయ వినియోగపు విద్యుత్ సరఫరా కోసం ఉన్నతాధికారుల ఆదేశాలతో ఓవర్లోడ్ విద్యుత్ నియంత్రికలపై దృష్టి పెట్టామన్నారు. తమ్మడపల్లి జి గ్రామంలో ప్రారంభించిన 25కేవిఎ నియంత్రిక వల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైన్మెన్ జి కుమార్, ప్రభాకర్, గుత్తేదార్ హరీష్, వర్కర్ సాయి, రైతులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**ప్రజాపక్షం/నర్సింహులపేట :** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగా నిలుస్తుందని సర్పంచ్ పెదమాముల యాకయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మసీదులో సర్పంచ్ యాకయ్య, ఉపసర్పంచ్ కాస యాకయ్యలు రంజాన్ ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్, వెంకన్న, గోపి, సంపత్, ముస్లిం పెద్దలు జహురు, మైనోద్దీన్, ఖాన్,



మున్వర్, నయిమ్ పాషా, మైపాషా, మస్తాన్, అన్వర్, అబ్జల్, ఖాజామీయా, జాఫర్, శంషోద్దీన్ పాల్గొన్నారు.

## అకాలవర్షంతో దెబ్బతిన్న పంటల నష్టాలు పరిశీలన

**ప్రజాపక్షం/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో సోమవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం బీభత్సం సృష్టించగా మిర్చి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో మంగళవారం సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో దెబ్బతిన్న ఆయా పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాలను అంచనా వేసారు. కాళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో 15 ఎకరాల మిర్చి, 10 ఎకరాల మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు ఉన్నతాధికారులకు అందించిన నివేదికలో వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఓ మని, ఎఇఒ పుష్పలత, కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్, వార్డు సభ్యులు సంతోష్, రైతులు కావేరి చంద్రు, పెంటి కాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## రూ.1లక్ష ఎల్‌వోసి అందజేత

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన మరికింది శ్రీనివాస్ బావి వద్ద పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు గాయపడి నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విషయాన్ని కట్కూర్ సర్పంచ్ బల్ల రవీంద్రనాథ్ తెలుసుకుని మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో రూ.1లక్ష బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు సర్పంచ్‌కు, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అద్యక్షుడు నర్సింహులు, వార్డు మెంబర్లు అరుణ్, గోపాల్, అజయ్, స్వామి, చంద్ర, గణేష్, ప్రశాంత్, అఖిల్, ఐలయ్య పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందిని రెండవ పీఆర్సీలో గుర్తించాలి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** గ్రామ పంచాయితీలో ఏళ్ల తరబడి పనులు చేస్తున్న వివిధ కేటగిరీలకు సంబంధించిన ఉద్యోగులు అందరినీ రెండవ పీఆర్సీ పరిధిలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ముందుగా అన్ని గ్రామాలలో సర్పంచ్, పంచాయితి కార్యదర్శులకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఎంపీడీవో మమతా భాయ్‌కి దర్నా సంబంధించిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 25న కలెక్టరేట్ ఎదుట నిర్వహించు ధర్నాకు మండలంలోని అన్ని గ్రామాల పంచాయితి ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఉద్యోగులకు కనీస వేతనం రూ.26వేలు, జీవో 51ని రద్దు చేసి, మల్టీ పర్పస్ విధానం తొలగించాలన్నారు. తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో కారోబార్లు ప్రభాకర్, శ్రీనివాస్, బాబుగౌడ్, నాగయ్య, చంద్రశేఖర్, శ్రీనివాస్, కొరివి శ్రీనివాస్, లలిత, శ్యామల, రాజు, సిబ్బంది దయాకర్,కిష్టయ్య పాల్గొన్నారు.

## కుటుంబానికి ట్రస్ట్ చేయూత




**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రానికి చెందిన ఎడవెల్లి ఐలయ్య (మేస్త్రి) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబాన్ని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు పరామర్శించి బియ్యం, నిత్యావసరాలు అందజేసి ట్రస్ట్ తరుపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. దాతల సహకారంతో నిరుపేదలకు సహకారాలు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ట్రస్ట్ కోశాధికారి కుమారస్వామి, పురుషోత్తం, శ్రీధర్, మృతుడి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## భయం లేకుండా పరీక్షలు రాయాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తిలోని కస్తూర్బా బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సాధిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వార్షిక పరీక్షలకు మానసిక సంసిద్ధతకై తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రత్యేకాధికారిని నవీన అద్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సాదిక్ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్ట్ న్యాయవాది సాధిక్ అలి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పరీక్షలకు భయపడవద్దని, పరీక్షల భయం ఉంటే చదివింది మర్చిపోయే అవకాశం ఉందన్నారు. సాధ్యం అని ప్రారంభిస్తే అసాధ్యాలన్నీ సాధ్యం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సాధిక్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన సర్పంచ్



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో చేయబడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మంగళవారం సర్పంచ్ రాజనర్సింహ నూతన పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. గ్రామంలో ప్రతి ఇంటి వరకు డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, పారిశుధ్య కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నస్వామి ఆశీస్సులు ఉండాలి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మల్లన్నస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని జిల్లా గ్రంధాలయ చైర్‌పర్సన్ సుహాసిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల గ్రామంలో జరుగుతున్న మల్లికార్జునస్వామి జాతర ఉత్సవాలకు జిల్లా గ్రంధాలయ ఛైర్‌పర్సన్ సుహాసిరెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్‌లు హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారు మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహం నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని అన్నారు. అనంతరం వారికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు శ్రీశైలంయాదవ్, రాధాకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ స్కాలర్షిప్‌కు సాయి సన్నిహిత్ ఎంపిక

**ప్రజాపక్షం/వెల్దుర్తి :** మంగళవారం రోజు విడుదలైన నేషనల్ మింట్ మెరిట్ స్కాలర్షిప్ కు నాలా చెరువు సాయి సన్హిత్ ఎంపిక కావడం జరిగిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి లో 8వ తరగతి చదువుతున్న నాలచెరువు సాయి సన్నిహిత్ ఎంపిక అయ్యాడు. ఈ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం 12000 రూపాయలు చొప్పున ఇవ్వనున్నారు. ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయ బృందం, వెల్దుర్తి ప్రజలు అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో రసాయనాలు తగ్గించాలి

### శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయాలి

### మండల వ్యవసాయ అధికారి స్రవంతి



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** రైతులు వ్యవసాయంలో రసాయనాలను, యూరియా వాడకాన్ని తగ్గించాలని మనోహరాబాద్ మండల వ్యవసాయ అధికారి స్రవంతి అన్నారు. వ్యవసాయ అధికారులు మనోహరాబాద్, కూచారం రైతు వేదికల్లో మంగళవారం కృషి విజ్ఞాన్ కేంద్రం సహకారంతో సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి స్రవంతి, శాస్త్రవేత్త ప్రతాప్ రెడ్డితో కలిసి రైతులకు ఎరువులను, పురుగుల మందులను, అవసరం మేరకు వాడుకుంటూ, నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. పంటల సాగులో సరైన చర్యలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. యూరియా వాడకం తగ్గించడం వల్ల నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడవచ్చు అని తెలిపారు. ఎరువుల వాడకం తగ్గించి జీవన ఎరువులు పి ఎస్ బి అజొబ్టక్టర్, రైజోబియం లాంటి ఎరువులు వాడకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు అధునిక పద్ధతిలో వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ స్రవంతి, ఏఈఓ లు నరేందర్, సచిన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్



**ప్రజాపక్షం/రామాయంపేట :** మెదక్ జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న ఇంటర్ పరీక్షలకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. మంగళవారం రామాయంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 28 ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సిసిటీవి కెమెరాలు, తాగునీరు, విద్యుత్, మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచామన్నారు. పరీక్షలకు ముందు తర్వాత ప్రత్యేక పోలీస్ ఎస్కార్ట్ వాహనం ద్వారా పరీక్ష పేపర్లు తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు సరైన సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ రజినికుమారితో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ ఆశీస్సులతో పట్టణ అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/మెదక్ :** శ్రీ మాత రేణుక ఎలమ్మ ఆశీస్సులతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని మెదక్ పురపాలక వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో పురపాలక ఎన్నికలలో విజయం సాధించిన మున్సిపల్ వైస్ చైర్మన్ దంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ దొంతి లక్ష్మి లను గౌడ సంఘం అధ్యక్షులు మంగ రమేష్ గౌడ్, ఆలయ అధ్యక్షుడు ఆరేళ్ల విద్యాధర్ గౌడ్‌లు అమ్మవారి సన్నిధిలో శాలువా, పూల మాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ నుండి రాజకీయంగా మొదిటి సారి కౌన్సిలర్ గా పోటీ చేసి విజయం సాధించి వైస్ చైర్మన్‌గా ఎన్నిక కావడం హర్షనీయమన్నారు. అనంతరం వైస్ చైర్మన్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో పాటు స్థానిక ఎమ్మెల్యే సహకారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ అధ్యక్షులు సురేందర్ గౌడ్, అర్చకులు వేదవ్యాస్, సంఘం బాధ్యులు అశోక్ గౌడ్, శంకర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, నర్సింలు గౌడ్, వెంకట్ గౌడ్, నాగరాజు గౌడ్, కొండల్ గౌడ్, విక్రమ్ గౌడ్, కుమార్ గౌడ్, సాయ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఉద్యోగుల డిఎ బకాయిలు చెల్లించాల్సిందే

### టిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** టిఎన్‌జిఒ అల్లాదుర్గం యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఐబి కార్యాలయంలో జిల్లా నాయకుల సమక్షంలో టిఎన్‌జిఒ అల్లాదుర్గం యూనిట్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం, శంకరంపేట్, రేగోడు మండలాలకు చెందిన టిఎన్‌జిఒ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిఎన్‌జిఒ మెదక్ జిల్లా అధ్యక్షుడు జెఎసి చైర్మన్ దొంత నరేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వాలు సైతం ఉద్యోగుల హక్కుల పట్ల బాధ్యతాయుతంగా, సానుకూలంగా ఉండాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా కంటి తుడుపు చర్యలు చేపట్టి బకాయిలను మరింత పెంచుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మెదక్ జిల్లాను భౌగోళిక అంశాలను పరిగణలోకి తీసుకోకుండా రాజన్న సిరిసిల్ల జోన్‌లో కలపడంతో నిరుద్యోగులకే కాకుండా ఉద్యోగులకు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా మెదక్ జిల్లా మొత్తాన్ని చార్మినార్ జోన్ లో కలపాలని డిమాండ్ చేశారు. అందుకు మండల స్థాయిలో టిఎన్‌జిఒ యూనియన్లు సైతం నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి మినికె రాజ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగికి వ్యక్తిగత లాభాలతో పనిలేదని, ఉద్యోగి హక్కులకు భంగం కలగకుండా ఉంటే ప్రజలకు మరింత సేవ చేయగలుగుతాడని అన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగుల వ్యవస్థలను అస్తవ్యస్థం చేసిన కారణంగానే ఉద్యోగులు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెటర్నరీ ఫోరం ప్రెసిడెంట్ గోపాల్, పంచాయతీ సెక్రటరీ ఫోరం అధ్యక్షులు సంతోష్, అల్లాదుర్గం యూనిట్ ప్రెసిడెంట్ ధర్మచందర్, ట్రెజరర్ వినీత్, వైస్ ప్రెసిడెంట్లు లింగప్ప, చంద్రకాంత్, జాయింట్ సెక్రెటరీ సునీల్, టీఎన్జీవో ఉద్యోగులు మహేందర్ రెడ్డి, అంజయ్య, చక్రధర్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

### చీఫ్ సూపరింటెండెంట్ శ్యామ్ రావు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరగనున్నాయని ఎగ్జామ్స్ చీఫ్ సూపర్డెంట్ శ్యామ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్విజిలేటర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 347, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 233 మంది విద్యార్థులు వార్షిక పరీక్షలకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు అన్ని పూర్తయినట్లు తెలిపారు. నిర్ణీత సమయంలో గా విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ అధికారి జారీన బేగం పాటు ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

## కుందేలు పిల్లను కాపాడిన మెదక్ డిపిఆర్ఒ



**ప్రజాపక్షం/ మెదక్ :** క్రికెట్ ప్రాక్టీస్ చేసే నెట్ వలలో చిక్కుకొని ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న అడవి కుందేలు పిల్లను మెదక్ డిపిఆర్ఒ రామచంద్ర రాజు రక్షించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్టేడియం వద్ద ఉదయం వాకింగ్ వెళ్తున్న డిపిఆర్ఒ రామచంద్ర రాజు, మెదక్ పశువర్ధక శాఖ డాక్టర్ ఎండి ఖాజా సలావుద్దీన్, ఎపిఆర్ఒ బాబు రావులు వలలో చిక్కిన కుందేలు పిల్లను గమనించి వెంటనే స్పందించిన డిపిఆర్ఒ దానిని రక్షించి పశువర్ధకశాఖ డాక్టర్ వద్దకు తీసుకువెళ్లగా ప్రథమ చికిత్స చేశారు. కుందేలు పిల్ల కోలుకోవడంతో అందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిపిఆర్ఒ మాట్లాడుతూ పశుపక్షాదులు, మూగజీవాల పట్ల అందరూ ప్రేమాభిమానాలు కలిగి ఉండాలన్నారు. వేసవి కాలంలో తాగునీటి కోసం చెలిమలు, ఇండ్ల దగ్గర కుళాయిల వద్దకు పక్షులు, జంతువులు వచ్చే అవకాశం ఉందని, వాటికి ఎటువంటి హాని తల పెట్టరాదని తెలిపారు. మూగ జీవాల పట్ల ప్రేమానురాగలు కలిగి ఉంటే ఆ భగవంతుని కరుణాకాటక్షాలు మనకు సిద్ధిస్తాయన్నారు.

## గురువుల మాట వింటే గొప్పవారవుతారు

### ప్రముఖ సంగీత దర్శకుడు రామాచారి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** గురువుల మాట వింటే గొప్పవారు అవుతారని ప్రముఖ సంగీత దర్శకుడు రామాచారి అన్నారు. కృషి విజ్ఞాన్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ లక్ష్మి కాంతరావు ఆధ్వర్యంలో గత ఏడాది పదో తరగతి వార్షిక పరిక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డితో కలసి రామారావు సహకారంతో రామాచారి చేతులమీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సినీ గాయకులు రామాచారి మాట్లాడుతూ గురువులు, తల్లిదండ్రులను ఎన్నటికి మరచిపోవద్దని, గురువుల మాటలు వింటే గొప్పవారవుతామని ఆయన సూచించారు. చదువుతో పాటు కలలు కూడా ఉండాలని ఆయన అన్నారు. ఆవులరాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల కలిగి ఉంటారని, జ్ఞానం, విజ్ఞానం కలిగి ఉంటేనే భవితకు బాటలు పడుతాయని అన్నారు. అంతకుముందు విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమలో ఎంఇఒ బుచ్యానాయక్, సర్పంచ్ మౌనికమురళీకృష్ణ, ఉపసర్పంచ్ బవన్నగారి శ్రీనివాస్, పులిమామిడి నవీన్‌గుప్తా, వ్యాపారవేత్త తాటి శ్రీనివాస్, బాలానగర్ ఎలైట్ ఛైర్మన్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, మాజీ వైస్ ఛైర్మన్ నాయిని వేణుగోపాల్‌రెడ్డి, పిల్లి ఆనంద్‌గుప్తా, హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబానికి మహిళ కాంగ్రెస్ నాయకురాలు ఇమ్మడి శివలక్ష్మి ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం జగదేవ్‌పూర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన బ్రాహ్మల మల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. ఐదు వేలు ఆర్థిక సాయం అందజేశారు.

## నిరుపేద వధువుకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం చెర్ల అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం పాము సరోజన రాజు కూతురు వివాహానికి ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్‌రెడ్డి 5వేల ఆర్థిక సహాయం అందించారు. మంగళవారం పడిగె లింగం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ కూతురు వివాహానికి ఆర్థికంగా తోడ్పాటునిచ్చిన వంగ రాజేశ్వర్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకొని,అవసరమైన సమయంలో అండగా నిలుస్తున్న ఆయన సేవాభావాన్ని అభినందించారు.

## ఎంపి రఘునందన్‌పై ఆరోపణలు సరికాదు

**ప్రజాపక్షం/రామాయంపేట :** మెదక్ ఎంపి రఘునందన్‌రావుపై సోషల్‌మీడియా వేదికగా జరుగుతున్న ఆరోపణలు, విమర్శలు సరికావని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగిరాములు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంపి రఘునందన్‌రావు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాత్రమే ఓటు వేశారని, కొందరు కావాలనే ఎంపికి వ్యక్తిగతంగా నష్టం కలిగించడానికి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావును గెలిపించారని ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో ఆయన తీసుకున్న నిర్ణయం సరైందేనన్నారు. బిజెపి జాతీయ స్థాయి నుండి కాంగ్రెస్ ముక్త భారత్ అనే నినాదంతో ముందుకు సాగుతుందని ఆపార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయడం బిజెపి సిద్ధాంతానికి అనుగుణంగానే జరిగిందన్నారు. కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం ఎంపీపై తప్పుడు ప్రచారం చేయడం దిష్టిబొమ్మలు దహనం చేయడం సరైన పద్ధతి కాదన్నారు.

# బస్తీ దవాఖాన, అంగన్వాడీ కేంద్రం తనిఖీ



**ప్రజాపక్షం / గజ్వేల్ :** మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో బస్తీ దవాఖానా, అంగన్వాడీ కేంద్రాలను మున్సిపల్ వైస్ చైర్మన్ కల్యాణ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు బస్తీ దవాఖానలోని గదులను పరిశీలించి వైద్యాధికారిణితో మాట్లాడారు. దవాఖానాలో అందుతున్న వైద్య సేవలు, మందుల నిల్వలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాల గు రించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ దవాఖానకు వ చ్చే రోగుల సంఖ్య, ఏయే రకమైన వ్యాధులతో ప్రజలు ఎక్కువగా వస్తున్నారు? అన్న వివరాలను ఆరా తీశారు. మె రుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన అక్కడ చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, కేంద్ర నిర్వహణ తీరును పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, బస్తీ దవాఖానలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, నిరు పేదలకు మెరుగైన వైద్యం, చిన్నారుల సంరక్షణ తదితర లక్ష్యమని వివరించారు.

# రైతు వేదికలో సహచర అభ్యాస శిక్షణ




**ప్రజాపక్షం/వెల్దుర్తి :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండల రైతు వేదికలో ఆత్మ వారి సౌజన్యంతో (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) సహచర అభ్యాస శిక్షణ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎఫ్‌పిఒ. ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ రైతులకు నానో ఫర్టిలైజర్స్, నేచురల్ ఫామింగ్, బయోచార్ మరియు వరిలో వివిధ రకాల వంగడాల సాగులో మెలకువలు మరియు సుస్థిర వ్యవసాయం సంబంధిత విషయాలలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రశేఖర్ డాక్టర్ ఎస్.కె గుప్తా రైతులకి సలహాలు సూచనలను శిక్షణ రూపంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ, వ్యవసాయ విస్తరణ అధికారులు మజీద్ అలీ, ఉత్తంకుమార్ చంద్రవేణి, సాయికిరణ్, సింధు తో పాటు ఎఫ్‌పిఒ బాడీ డైరెక్టర్లు, మెంబర్లు ఆత్మ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే రైతులకు శిక్షణ, సలహాలు సూచించి శిక్షణ పొందిన రైతులకి ఆత్మ వారి ఆధ్వర్యంలో శిక్షణ సర్టిఫికెట్లు అందజేశారు.

# 25 నుండి డేటా టు డెసిషన్స్‌పై వర్క్ షాప్



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్‌ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం కంప్యూటర్ సైన్స్ బిజినెస్ సిస్టమ్స్ విభాగ ఆధ్వర్యంలో ఫ్రేమ్ డేటా టు డెసిషన్ ఎక్స్‌ప్లోరింగ్ ట్రెండ్స్ ఇన్ బిజినెస్ అనలిటిక్స్ అనే అంశంపై ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన థింక్‌మేట్స్ సిఇఒ విక్రాంత్ షితోలే, మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా అనలిటిక్స్ రంగాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పులను వివరించారు. ప్రస్తుత కాలంలో జనరేటివ్, ఎఐ యొక్క ప్రాముఖ్యతను అప్లికేషన్లను వివరిస్తూ విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. అయితే ఈ కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ భీమా, ఫ్యాకల్టీ గణేష్ నాయుడుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో సుమారు ఒక వంద నలభై మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని వారి ల్యాప్‌టాప్ ల ద్వారా ప్రత్యక్షంగా డేటా విశ్లేషణ పద్ధతులను ప్రాక్టీస్ చేసి నూతన మేలుకువలను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజయ్, దూబే వివిధ విభాగాధిపతులు డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, మేనేజర్ బాపిరాజు, మల్లికార్జున్, తదితరులు ఉన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** జిల్లాలో నేటి నుంచి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఏలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాల వరకు చేరేవరకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 54 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 54 మంది చీఫ్ సూపరింటెండెంట్లు 22 మంది అదనపు చీఫ్ సూపరింటెండెంట్లు 54 మంది డిపార్ట్మెంట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్షల పరివేక్షణకు మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 4 గురు సిటింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 17,762 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 18,224 మంది విద్యార్థులు హాజరు కానుండగా జిల్లాలో మొత్తం 35 986 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, డీఈఓ వెంకటేశ్వర్లు, జిల్లా ఇంటర్మీడియట్ ఈ.ఓ గోవిందరామ్, ఆర్టీసీ ,పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు ,

## ఉపాధ్యాయుల ప్రవర్తనపై డిప్యుటేషన్‌కు దారి..

**ప్రజాపక్షం/చేర్యాల:** చేర్యాల మండలంలోని ఆకునూర్ జిల్లా ఉన్నత పాఠశాలలో పిఈటిగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కవిత, హిందీ పండిట్ ఉపాధ్యాయులు మహ్మద్ అజీజ్ పాషా ఇద్దరు ఉపాధ్యాయుల మధ్య వచ్చిన దుష్ప్రవర్తన ఆరోపణ ఒకరిపై ఒకరు ఆరోపించుకోవడంతో వివాదం డిప్యుటేషన్‌కు దారి తీసింది.ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆరా తీసి హిందీ పండిట్ ఉపాధ్యాయుడు మహ్మద్ సాజిద్ బాషాను దానంపెల్లి జిల్లా ప్రభుత్వ పాఠశాలకు డిప్యుటేషన్ చేస్తు ఉత్తర్వులను జారీ చేశారు.ఈ విషయమై జిల్లా విద్యాశాఖ అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

## గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### సిద్దిపేట త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మీ బాబు



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,నేరాల నియంత్రణ,శాంతి భద్రతల పరిరక్షణలో ఉపయోగపడుతాయని సిద్దిపేట త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మీ బాబు అన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మి పెరుమాళ్ ఆదేశానుసారం సిద్దిపేట త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల సర్పంచులతో సిసి కెమెరాల ఏర్పాటు గురించి మంగళవారం ఇన్స్‌పెక్టర్ లక్ష్మీ బాబు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి కెమెరాల ఏర్పాటుతో గ్రామాల్లో నేరాలను నియంత్రించవచ్చని,రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని,అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా,శాంతి భద్రతల పరిరక్షణలో ఉపయోగపడుతాయన్నారు. ప్రతి గ్రామంలో ప్రధాన కూడళ్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలు,దేవాలయాలు,ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామ సర్పంచ్‌లు తమ గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటుకు గ్రామస్తులతో మాట్లాడి సిసి కెమెరాలు ఏర్పాటుకు తగు సహాయం అందించే వారిని గుర్తించి ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలని,అందుకు పోలీస్‌శాఖ నుండి సాంకేతిక సహాయం అందించబడుతుందని తెలిపారు. గ్రామాలలో ప్రజల సహకారంతో నేరాలను అరికట్టడం,భద్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా పని చేస్తామని,అందుకు సర్పంచ్‌లు,గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పిఎం క్రీడా మహోత్సవాలను విజయవంతం చేయాలి

### బిజెపి ఎం జిల్లా ఆధ్యక్షుడు సంపత్

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** కరీంగనర్ పార్లమెంటు పరిధిలో కేంద్రా హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ నాయకత్వంలో నిర్వహించు ఈ నెల 25 నుండి 27 వరకు నిర్వహించు ప్రధాని క్రీడా మహోత్సవాలను విజయవంతం చేయాలని పీ ఎం క్రీడా మహోత్సవాల కో ఆర్డినేటర్ దురిశెట్టి సంపత్ పిలుపు నిచ్చారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలో ప్రధాన మంత్రి క్రీడామహోత్సవాల సన్నాహక సమవేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో నిర్వహించు పి ఎం క్రీడా మహోత్సవాల్లో పాల్గొని వారి నైపుణ్యాన్ని నిరూపించుకుని బహుమతులు గెలుపొందాలని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉన్నందున ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మాచర్ల కుమారస్వామి, బొమ్మగాని సతీష్, మాజీ కౌన్సిలరు దొడ్డి శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు నరేశ్, అక్కన్నపేట మండల ఆధ్యక్షుడు రామం మహేందర్‌రెడ్డి,తో పాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యంపై దృష్టి సారించాలి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** సాగులో రసాయనాల ప్రభావంతో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నందున ప్రకృతి సేద్యంపై దృష్టి సారించాలని మండల వ్యవసాయాధికారి వసంతరావు పేర్కొన్నారు. రసాయన ఎరువులు అధికంగా వినియోగించడంతో సాగు వ్యయం పెరగటంతో పాటు భూసారం తగ్గి పోతుందన్నారు. సేంద్రీయ కర్బనం తగ్గిపోవడం వల్ల పంటల దిగుబడి తగ్గుతుందన్నారు. సోమవారం మండల పరిధిలోని అలీరాజ్‌పేట గ్రామంలో నేషనల్ మిషన్ అఫ్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్‌ఎంఎన్‌ఎఫ్)ఆధ్వర్యంలో పకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లిలో గత నాలుగు సంవత్సరాలుగా ప్రకృతి సెద్యం చేస్తున్న యువ రైతు శ్రీనాథ్‌తో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత,తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధానాలు, ఘన,జీవామృతం తయారీ విధానం, సహజ కిటకనాశనాలు తదితర అంశాలపై వివరించారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తుల మార్కెటింగ్ సదుపాయం అవగాహన కల్పించారు.

## క్రీడాకారులను అభినందించిన మండల ఎండిఓ



**ప్రజాపక్షం / నందిపేట్:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడోత్సవాలలో నందిపేట్ మండల తరపున ఖోఖో పోటీల్లో రాష్ట్ర స్తాయిలో పాల్గొన్న క్రీడాకారిణి పోలపెల్లి నందిత, రామ్ సింగ్, జిల్లా స్తాయిలో ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో బంగారు పతకాలు సాధించిన రెంజర్ల శ్రీవల్లి, ఎర్రోల్ల శ్రుతజ్ఞ, జోగిని ప్రేమలతలను ఎండివో శ్రీనివాస్ రావు అభినందించారు. నందిపేట్ గ్రామ ఉపసర్పంచ్ వాసవి రాంచందర్, శ్రీ గీతా కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ కానూరి గంగాసాగర్, స్తానిక ఫిజికల్ డైరెక్టర్ నాంచారి శ్రీనివాస్, పిఈటి మగ్రిపల్లి సుమలత, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా రాష్ట్రస్తాయిలో పాల్గొన్న పోలపల్లి నందితకు నందిపేట్ గ్రామ 9వ వార్డు సభ్యులు రెమ్మ రవి రూ. 5 వేలు నగదు పారితోషికాన్ని అందజేశారు.

## సిఎం రిలీఫ్.. ఫండ్ విడుదల



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని వెల్మల్ గ్రామానికి చెందిన ముగ్గురికి సిఎం రిలీఫ్ ఫండ్ విడుదల అయినట్టు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంద మహిపాల్ తెలిపారు. గొజి ముత్తెమ్మకు రూ. 14 వేల 500, ముప్పెడ శ్రీనివాస్‌క రూ. 12 వేల 500, ఉమ్మెడ గంగామణికి రూ. 18 వేలు చెక్కులు అందజేశారు.

# మంత్రి వివేక్‌పై దాడి ప్రజాస్వామ్య విరుద్ధం

**ప్రజాపక్షం / మందమర్రి :** క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఎన్నిక విషయంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వాహనంపై బిఆర్ఎస్ శ్రేణులు జరిపిన దాడిని మందమర్రి పట్టణ కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని కొట్టిపారేశారు. చైర్‌పర్సన్ పదవి కోల్పోతామనే భయంతోనే క్యాతనపల్లి ఫ్లైఓవర్ వద్ద మంత్రి వాహనం, పోలీసుల వాహనాలపై, కాంగ్రెస్ కార్యకర్తలపై రాళ్లదాడికి పాల్పడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో హింసాత్మక చర్యలు సరికావని, మంత్రి స్థాయి నాయకుడిపై దాడి చేయడం అత్యంత దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. బిఆర్ఎస్ వర్గంలోని



ఇద్దరు కౌన్సిలర్లను మాజీ ఎంఎల్ఏ బాల్క సుమన్ బెదిరించి నిర్బంధించారని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నా బిఆర్ఎస్ గుండాయిజం కొనసాగిస్తోందని, ఇకపై మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు లేదా దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మ ణ్, నాయకుడు పైడిమల్ల నర్సింగ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు పటిష్ట పోలీసు బందోబస్తు

### జిల్లా ఎస్‌పి జానకి షర్మిల

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నేటి నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.పరీక్షలు ప్రశాంతంగా,పారదర్శకంగా,నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ తరపున విస్తృత స్థాయిలో భద్రతా చర్యలు చేపట్టనట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 23 పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయడంతో పాటు,పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో బిఎన్ఎస్ సెక్షన్ 163(144 సెక్షన్ పాతది)అమలు చేయబడుతుందని తెలిపారు.అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా,ట్రాఫిక్ నియంత్రణ చర్యలు,ప్రశ్నాపత్రాల రవాణా,పరీక్ష అనంతరం సమాధాన పత్రాల భద్రత కోసం ప్రత్యేక ఎస్కార్ట్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.పరీక్షల ప్రారంభం నుండి ముగింపు వరకు నిరంతర పోలీసు పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు.విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని,పరీక్షల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక బందోబస్తు కొనసాగుతుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.




# చలో సెక్రటేరియట్ ఆర్టీసీ బస్సులు

**ప్రజాపక్షం/నిర్మల్/బైంసా :** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిర్మల్,బైంసా డిపోల నుండి భారీ సంఖ్యో ఆర్టీసీ కార్మికులు హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి తరలివెళ్లారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలని,కార్మికులకు రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు పెద్ద ఎత్తున ఈ నిరసనలో పాల్గొన్నారు. ముఖ్యంగా ఆర్టీసీలో ప్రైవేటికరణ దిశగా అడుగులు వేయ డం ఆపాలని,సంస్థను కాపాడుకోవడానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు.పాత బస్సుల స్థానంలో కొత్త ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెట్టి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని,అలాగే సంస్థలో ఖాళీగా ఉన్న కండక్టర్ డ్రైవర్ పోస్టులను తక్షణమే భర్తీ చేసి నిరుద్యోగులకు అవకశం కల్పించాలని వార్డు విజ్ఞప్తి



చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని,తక్షణమే పెండింగ్‌లో ఉన్న హామీలన్నింటినీ అమలు చేయాలని కార్మికులు స్పష్టం చేశారు. హక్కుల సాధనన కోసం చేపట్టిన ఈ పోరాటంలో నిర్మల్ జిల్లా పరిధిలోని వివిధ డిపోల నుంచి కార్మికులు స్వచ్ఛందంగా తరలిరావడంతో బస్టాండ్ పరిసరాల్లో సందడి నెలకొంది.తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని,ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు.

# ధర్మపురి సంజయ్‌కి కాంగ్రెస్‌లో కీలక పదవి కేటాయించాలి

### గిపిసిసి చీఫ్‌కు మున్నూరుకాపు కులస్తుల వినతి

### గాంధీభవన్‌కు భారీగా తరలిన మున్నూరుకాపు ప్రతినిధులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ నగర తొలి మేయర్, జిల్లా మున్నూరుకాపు అధ్యక్షులు ధర్మపురి సంజయ్‌కు కాంగ్రెస్ పార్టీలో కీలక పదవి కేటాఇంచాలని మున్నూరుకాపు కులానికి చెందిన ప్రతినిధులు గంగాధర్, బెల్దరి గోపి, ప్రసాద్, పుప్పాల రవి, రణధీర్ కోరారు. ఈ మేరకు జిల్లా నుండి పెద్ద ఎత్తున సోమవారం హైదరాబాద్ లోని గాంధీభవన్‌కు తరలివెళ్లారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అందుబాటులో లేకపోవటంతో గాంధీభవన్ ఇన్‌చార్జి టీపీసీసీ ఉపాధ్యక్షులు కుమార్ రావుకు వినతిపత్రం అందజేశారు. మహేష్‌కుమార్‌గౌడ్‌కు తమ ఆవేదనతో కూడిన వినతిపత్రం అందించాలని కోరారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో సుమారు 450000 మంది మున్నూరుకాపు ఓటర్లున్నారని గుర్తు చేశారు. గత 12 సంవత్సరాలుగా జిల్లాలో మాకు సరైన రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా పోయిందని పత్రంలో ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు, బలహీన వర్గాల పార్టీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఉందని, జిల్లా సంఘానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మపురి శ్రీనివాస్ తనయుడికి కీలక పదవి ఇవ్వాలని కోరారు. పార్టీలకతీతంగా మున్నూరుకాపు సోదరులందరం సోదరమనులందరూ ఏకమై మేము మీకు విన్నవించుకున్నది ఏమనగా మా జిల్లా అధ్యక్షుడు ధర్మపురి సంజయ్‌కి మీరు ఏదైనా గౌరవప్రదమైన పదవి ఇచ్చి మున్నూరుకాపుల అభ్యున్నతికి నాంది పలకాలన్నారు. మా సంజయ్ గతంలో మేయర్‌గా పని చేశారని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో క్రియాశీలకంగా నిజామాబాద్ కార్పోరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా పని చేశారని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ మున్నూరుకాపులకు ఇచ్చిన ప్రాతినిధ్యాన్ని ఎన్నటికీ మరిచిపోమని మున్నూరుకాపు సోదరీమనులందరం ఏకగ్రీవంగా కోరుకుంటున్నామన్నారు. మున్నూరుకాపు సోదరులు అందరం కూడా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడుతామని మా అందరికి నాయకత్వం వహిస్తున్న మాజీ మేయర్ ధర్మపురి సంజయ్‌కి కాంగ్రెస్ పార్టీలో కీలక పదవి అప్పగించి మున్నూరుకాపులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జిల్లా నుండి గాంధీభవన్‌కు తరలివెళ్లిన వారిలో మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు కార్యకర్తలున్నారు.

### ఆర్టీసీ చైర్మన్ పదవి ఖాయమా ?

మున్నూరుకాపులకు జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన ధర్మపురి సంజయ్‌కు ఆర్టీసీ చైర్మన్ పదవి ఖాయమైందని జిల్లాలో ఊహాగానాలు వినిపించాయి. తర్వాత మరోక కీలక పదవి ఇవ్వనున్నట్లు జిల్లాలో చర్చ కొనసాగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుడిగా మున్నూరుకాపు రథసారథిగా వ్యవహరిస్తున్న ధర్మపురి సంజయ్‌కు తప్పకుండా కీలక పదవి వస్తుందని వెంటనే పదవి ఇవ్వాలని మున్నూరుకాపు ముఖ్య నేతలు హైదరాబాద్ వెళ్లటం గమనార్హం. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పదవి ఇవ్వనున్నట్లు సమాచారం.

# పకడ్బందీగా ఇంటర్,పది పరీక్షలు

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఇంటర్మీడియట్,పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,హైదరాబాద్ నుంచి,ఇంటర్మీడియట్,పదతరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలిసి,అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ..ఎస్ఎస్‌సి,ఇంటర్ పరిక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు.పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు.పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ,ఇంటర్మీడియట్,పదవతరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఇంటర్మీడియట్ కు సంబంధించి జిల్లాల్లో మొత్తం నేటి నుంచి,మార్చి 18 వరకు,6652 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు,6473 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు,మొత్తం కలిపి 13125 విద్యార్థులు,23 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని అన్నారు.పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు ఉదయం 9.30 నుండి 12.30 వరకు,47 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 9758 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద,పరీఓఆ పత్రాల తరలింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు,విద్యార్థులకు సౌకర్యవంతమైన బెంచీలు,సరైన లైటింగ్,సిబ్బందితో కూడిన వైద్య శిబిరం,తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.పరీక్షలు జరుగుతున్నతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు.పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి,బిఎన్ఎస్ సెక్షన్ 163(సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు.ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా,పారదర్శకంగా పరీక్షలను పూర్తి చేయాలని తెలిపారు.ఈ వీడియో కన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,ఆర్డీఓ రత్న కళ్యాణి,డీఈవో భోజన్న,డిఐఈఓ పరుశురాం,డిపివో శ్రీనివాస్,ఖజానా శాఖ అధికారి సరోజ,డిఎంహెచ్ఓ రాజేందర్, రవాణా శాఖ అధికారి దుర్గా ప్రసాద్,ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు..

**ప్రజాపక్షం/బోథ్ :** వేసవి కాలం దృశ్య ప్రయాణికులకు వివిధ అవసరాల రిత్యా బయటికొచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు మీర్ ఇర్షాద్ అలీ చలివేంద్రాన్ని మంగళవారం బోథ్ లో అంబెడ్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పడి చేయడం వల్ల ప్రజలు ఇర్షదును అభినందించారు.ఈ కార్యక్రమంలో తన మిత్రులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి:** మండలంలోని కోనాపూర్ అటవీ ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు మంగళవారం కన్సర్న్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. కోనాపూర్ వాసంగట్టు తండాకు చెందిన లకావత్ రాజేందర్ చౌట్‌పల్లికి ఇసుక రవాణా చేస్తున్నాడని విశ్వసనీయ సమాచారం మేరకు అటవీ అధికారులు ట్రాక్టర్‌ను పట్టుకుని స్వాధీనం చేసినట్లు తెలిపారు. ట్రాక్టర్‌ను కమ్మర్‌పల్లి అటవీ రేంజ్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో ఉంచి అతనిపై కేసు నమోదు చేసినట్లు కన్సర్న్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్ తెలిపారు. ఇలాంటి అడవి ప్రాంతం నుండి అక్రమ ఇసుక, కట్టెలు రవాణాకు పాల్పడితే వారిపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని సూచించారు.

